http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## సర్పంచుల ఎన్నిక
# ఏకగ్రీవం కావాలి

- ఏకగ్రీవాలకు ప్రాధన్యం ఇవ్వండి
- ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే
- రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం
- స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలి
- గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు, ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలి
- నియోజకవర్గాలలో బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదే



హైదరాబాద్

స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం అయ్యారు. కులగణనతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నందున అన్నింటినీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున అందులో ప్రజల్లోనే.. గ్రామాల్లో ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు , ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలని సూచించారు. కులగణన చట్టబద్దం అయినా అవకపోయినా. నియోజకవర్గ స్థాయిలో నలభై రెండు శాతం పదవులు బీసీలకు కేటాయించేలా బాధ్య తను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలని.. సమన్వయం తెచ్చుకోవాలని సూచిం చారు. కులగణన, ఎస్సీ వర్గీకరణను - మిగతా3లో



## కీలక నిర్ణయం తీసుకున్న
## తెలంగాణ ఇంటర్ బోర్డు

- తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి
- ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- థియరీ ఎగ్జామ్స్ జరిగే సెంటర్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న ఇంటర్ బోర్డు

తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇం టర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీ క్షల నిర్వహణలో ఎలాంటి అవకతవ కలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. - మిగతా3లో

## సర్వే ద్వారా రాష్ట్రంలోని
## బీసీలకు మరింత న్యాయం



- బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టింది
- ఈ మొత్తం బీసీ సర్వే ప్రక్రియలో పార్టీ, ప్రభుత్వపరంగా కాంగ్రెస్ అధినాయకత్వం చాలా సహకరించింది
- ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ లేఖ

హైదరాబాద్:

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలకు సోనియా, రాహుల్ గాంధీలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా శ్రమించారని వెల్లడించారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు - మిగతా3లో



## బీజేపీకి మొదటి
## ప్రాధాన్యత దేశమే

- కులమత ద్వేశాలను కాంగ్రెస్ రెచ్చగొట్టే ప్రయత్నం
- కాంగ్రెస్‌ను చీల్చి చెండాడిన మోదీ
- ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంది
- మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించాం
- 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసింది
- కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయి
- వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసింది

## ఉప ఎన్నికలు రావాలని
## ప్రజలు కూడా కోరుకుంటున్నారు

- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలి
- యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశాం
- అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశాం
- ఉప ఎన్నికలపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్



న్యూఢిల్లీ

ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలని చెప్పారు. అదే అంశంపై న్యాయం నిపుణులతో చర్చిస్తామని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరుతానని తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని చెప్పారు. యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్య హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలోని యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. వైస్ - మిగతా3లో



## ఫిబ్రవరి 10న
## పరీక్షా పే చర్చ

- ఆహ్వానం పలికిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు
- ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం
- ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు.

## రేషన్ కార్డులకు
# నిబంధనల కిరికిరి

- కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు
- కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు.
- అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది



హైదరాబాద్

తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో... కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. పిల్లల పేర్లు - మిగతా3లో



## అక్రమ వలసదారుల
## తరలింపు కొత్తేమీ కాదు

- అక్రమవలస దారులకు సంకెళ్లు..
- స్పందించిన విదేశాంగ మంత్రి
- అక్రమ వలసదారులను భారత్ కు తిప్పి పంపిన అమెరికా
- రాజ్యసభలో ప్రకటన చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి
- 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడి

# బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే



**న్యూఢిల్లీ :** సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.

**బాబా సాహెబ్ ఆలోచనలు..**

మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు. 2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

**రంగులు మార్చడంలో..**

మనం చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు మోదీ. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారు. ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందన్నారు. వాళ్ళు ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

**నెహ్రూ సమయంలో కూడా..**

దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ క్రమంలో ముంబైలో కార్మికుల సమ్మె జరిగింది. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారు. దీనికి గాను నెహ్రూ జీ అయనను జైల్లో పెట్టారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్నీ ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనను కూడా జైల్లో పెట్టారు. లతాజీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్ పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీని కారణంగా అయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారు.


**రాజ్యాంగ స్ఫూర్తిని..**

వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు మోదీ. రాజ్యాంగాన్ని ఎలా తుడిచిపెట్టారో గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారు. దేవ్ ఆనంద్ నిరాకరించారు. దీంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించింది.

**దశాబ్దాలుగా పెండింగ్ ప్రాజెక్టులకు..**

గతంలో పనులు ఎలా జరిగేవో ప్రధాని మోదీ ఉదాహరణతో సహా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం కోసం సరయు కాలువ ప్రాజెక్టు ఉంది. దీనికి 1972లో ఆమోదం లభించింది. అది 5 దశాబ్దాలుగా అలాగే కొనసాగింది. కానీ 2021లో మేము వచ్చి దీన్ని ప్రారంభించాము. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టుకు 1994లో ఆమోదం లభించింది. 3 దశాబ్దాల తర్వాత మేము దానిని 2025లో పూర్తి చేశాము. ఒడిశాలోని హరిదాస్‌పూర్-సారదీప్ రైల్వే లైన్ 1996లో ఆమోదించబడింది. మేము దీన్ని 2019లో కూడా కంప్లీట్ చేశాం. అసోంలోని బోగి బ్రిట్ 1989లో మంజూరు చేశారు. ఇది 2018లో పూర్తయింది. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులను ఆలస్యం చేయడం ఒక సంస్కృతిగా మారిపోయిందన్నారు మోదీ. ఈ కాంగ్రెస్ సంస్కృతిని వదిలించేందుకు మేము 'ప్రగతి' అనే వ్యవస్థను సృష్టించి పూర్తి చేశామని మోదీ స్పష్టం చేశారు.

# అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు



**న్యూఢిల్లీ :** అమెరికా అక్రమ వలసదారులను తిరిగి స్వదేశానికి పంపుతోన్న తరుణంలో.. వారి పట్ల ఆ దేశం వ్యవహరిస్తున్న తీరుపై రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాజ్యసభలో స్పందించారు. అక్రమ వలసదారులను స్వదేశానికి పంపడం నేడు కొత్తేమి కాదన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని ఆయన తెలిపారు. విమానంలో వారిని తిరిగి తీసుకు వస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు. విదేశాలల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు తేలితే తమ పౌరులను తిరిగి తీసుకు రావడం అన్ని దేశాల ప్రాథమిక బాధ్యత అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. అయితే ఇలా దేశం నుంచి వెనక్కి పంపుతోన్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ఉండాలని.. అమెరికా అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతోన్నట్లు ఆయన తెలిపారు. ఇక బహిష్కరణకు గురైన వారు అందించిన సమాచారం ఆధారంగా.. ఏజెంట్లు.. ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. ఇదే సమయంలో.. చట్టబద్దమైన ప్రయాణికులకు వీసాలను సులభతరం చేయడంతోపాటు .. అక్రమ వలసదారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఉండాలన్నారు. అయితే మహిళలు, చిన్న పిల్లలతో ఈ విధంగా వ్యవహరించడం లేదని తమకు సమాచారం అందిందని తెలిపారు.

మరోవైపు లోక్‌సభలో.. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి స్వదేశానికి పంపడంపై కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, గౌరవ్ గోగొయ్‌లతోపాటు కేసీ వేణుగోపాల్ ఇచ్చిన వాయిదా తీర్మానానికి సంబంధించి నోటీసులు అందజేశారు. అమృత్‌సర్‌లో బుధవారం సీ 17 యుద్ధ విమానంలో 104 మంది భారతీయ అక్రమ వలసదారులు యూఎస్ నుంచి తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు యూఎస్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన వలసదారుల చేతులకు సంకెళ్లు వేశారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రతిపక్షాలు సైతం మండిపడుతోన్నాయి.

**బహిష్కరణపై ప్రభుత్వం మౌనం..**
**మండిపడుతోన్న ప్రతిపక్షాలు..**

అమెరికా నుంచి బహిష్కరణకు గురైన భారతీయుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు విమర్శించారు. అక్రమ వలసదారుల పట్ల వ్యవహరించిన తీరు పట్ల ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఈ ప్రయాణంలో తమ చేతులకు సంకెళ్లు వేశారని.. అమృత్‌సర్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం తమ చేతులకు ఉన్న సంకెళ్లు విప్పారంటూ అక్రమ వలసదారులు పేర్కొన్నారు. అదీకాక ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌తోపాటు ఇతర ప్రతిపక్ష ఎంపీలు అమెరికా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా.. పార్లమెంట్‌లో ప్రదర్శన నిర్వహించారు. అలాగే మరికొంత మంది నాయకులు అయితే చేతులకు సంకెళ్లు ధరించారు.

# వన్ టైమ్ టోల్ పాస్

**న్యూఢిల్లీ :** జాతీయ రహదారులపై ప్రయాణించే మధ్యతరగతి, ప్రైవేట్ కార్ల యజమానులకు టోల్ ఛార్జీల వసూల నుంచి కొంత ఉపశమనం కల్పించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ సరికొత్త ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు ఎప్పుడు టోల్ రోడ్డు ఎక్కితే.. అప్పుడు టోల్ ఛార్జ్ వసులూ చేస్తున్నారు. ప్రయాణించే దూరం, వాహనం రకాన్ని బట్టి ఈ టోల్ ఉంటుంది. అయితే.. కొత్త విధానంలో వార్షిక టోల్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. ఇది.. మధ్యతరగతి వర్గాలకు, ప్రైవేట్ కార్ల యజమానుల లబ్ధి చేకూర్చనుంది. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదిస్తున్న "వార్షిక టోల్ పాస్" ఆఫర్ ను తీసుకోవాలంటే.. కారు యజమానులు రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్ తీసుకున్నప్పటి నుంచి ఆ కారులో 12 నెలల పాటు దేశంలోని టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం పొందుతారు. అదే తీరుగా.. "జీవితకాల పాస్" ఆప్షన్‌ను కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ విధానంలో.. వాహన యజమానులు ముందుగానే రూ. 30 వేలు ముందస్తు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ లో పాసు తీసుకున్న వారికి లైఫ్ టైమ్ అంటే.. 15 సంవత్సరాల పాటు టోల్ పాస్ పొందవచ్చు. జాతీయ రహదారుల ద్వారా ప్రయాణించే ప్రైవేట్ కార్ల యజమానులకు నెలవారీ పాస్‌లు అందిస్తున్నారు. వాళ్లు తీసుకున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే ఈ సౌకర్యం కల్పించగా.. ఇందుకోసం నెలకు రూ. 340 చెల్లించాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి ఒక్కో కారు యజమాని రూ. 4,080 చెల్లిస్తున్నట్లు. అలాంటి వాళ్లంతా.. ఈ కొత్త ఆఫర్ ద్వారా రూ. 3,000 తోనే, 12 నెలల పాటు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తారని సమాచారం. అంటే.. ఏడాదికి రూ. 1,080 ఆదా చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్ ను సైతం ఫాస్ట్‌ట్యాగ్ సిస్టమ్‌లోనే అమలు చేయనున్నారు. ఇప్పుడు వాడుతున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే సరికొత్తగా ఏడాది, లైఫ్ టైమ్ ఆఫర్లను జోడించనున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా ఆ వివరాలు ఆటోమేటిక్‌గా గుర్తించనున్నారు. ఇది నిత్యం టోల్ రోడ్లపై తిరిగే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. దేశంలో టోల్ రోడ్లు, వసూలు చేస్తున్న టోల్ రుసుములపై కొంత అసంతృప్తి ఉన్న విషయం అందరికీ తెలుసు. అందుకే.. కేంద్రం సైతం క్రమంగా టోల్ వసూళు లో కొత్త విధానాలు, ఆఫర్లు ప్రకటిస్తోంది. ప్రస్తుత ఆలోచన కార్యరూపం దాల్చితే.. హైవే వినియోగదారులకు టోల్ ఛార్జుల నుంచి మరింత ఉపశమనం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయంపై ఇటీవల ప్రకటన ఇచ్చారు, ప్రైవేట్ కార్ల యజమానులకు వీలుగా, సౌకర్యం కలిగించే ఆఫర్లను తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరం 2023-24లో దేశంలో రూ. 55,000 కోట్ల టోల్ ఆదాయం వసూలైంది. ఈ ఆదాయంలో ప్రైవేట్ కార్ల భాగస్వామ్యం కేవలం 8,000 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే, టోల్ లావాదేవీలు, వసూళ్ల ధోరణి పరిశీలిస్తే.. 53% లావాదేవీలు ప్రైవేట్ కార్లవే అని తెలుస్తోంది. కానీ టోల్ వసూళ్లలో వాటా కేవలం 21% మాత్రమేగానే ఉంటోంది. అందుకే.. సరికొత్త విధానంలో వీరికి కొంత మేర లబ్ధి చేకూర్చాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాలలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దాదాపు 60 శాతం ట్రాఫిక్ ప్రైవేట్ వాహనాలదే. అయినప్పటికీ, వాణిజ్య వాహనాల రాకపోకలు పగలు, రాత్రి అంతా దాదాపు సమానంగా ఉంటుంది. ఈయర్లీ పాస్ ఆఫర్ అమలు చేస్తే మొదట్లో నేషనల్ హైవే అథారిటీ కొంత ఆదాయాన్ని కోల్పోవచ్చని అంటున్నారు. అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలలో ఈ పాస్‌లకు గిరాకీ పెరుగుతుందని, వాహనదారులు ఈ పాస్ లను తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్ల యజమానులు.. ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకొని జాతీయ రహదారులపై మరింత దూరం, మరిన్ని ఎక్కువ సార్లు ప్రయాణాలు చేస్తారని అంచనా వేస్తోంది.




## ఢిల్లీలో మేము ఓడిపోతాం.. గెలుపు ఆపార్టీదే

**తేల్చేసిన కాంగ్రెస్ అగ్రనేత**

**ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి.**




**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడనున్నాయి. ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే.. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ గురువారం న్యూఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని చేపడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతున్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం ఆప్ చాలా బలంగా ఉందన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆప్‌ను తక్కువ అంచనా వేశాయన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలను విశ్వసించలేమని చెప్పారు. ఢిల్లీ ప్రజలు సైతం ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ఆసక్తి కనబరిచారని పేర్కొన్నారు. శనివారం ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ప్రభావం చూపిందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ 17 నుంచి శాతం ఓట్లు సాధించ వచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ బాగా పోరాడిందన్నారు.

అయితే ఓటర్లు ఏ మేరకు మద్దతు తెలిపారో.. ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాలన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. ఆప్, బీజేపీపై మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు.. ఓటర్లకు నగదు పంచి.. ఎన్నికల విశ్వసనీయతను దారుణంగా దెబ్బతీశాయన్నారు. తాను ఈ ఎగ్జిట్ పోల్స్‌ను విశ్వసించనన్నారు. ప్రజా తీర్పు.. బీజేపీ, ఆప్‌కు వ్యతిరేకంగా రానుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోందని ఎంపీ ప్రమోదు తివారీ వెల్లడించారు. మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీనే విజయం సాధిస్తుందంటూ దాదాపు అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. కానీ కేకే సర్వే మాత్రం ఆప్ ఘన విజయం సాధిస్తుందని ప్రకటించింది. అంతేకాదు.. ఢిల్లీ అసెంబ్లీ నియోజకర్గంలోని మొత్తం 9 జిల్లాల్లో ఆప్‌కి, బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో సోదాహరణగా ఈ సర్వే వివరించింది. ఇక న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సందీప్ దీక్షిత్, బీజేపీ అభ్యర్థిగా పర్వేష్ వర్మ బరిలో నిలిచారు.?

## ఫిబ్రవరి 10న పరీక్షా పే చర్చ



**న్యూఢిల్లీ :** విద్యార్థుల్లో పరీక్షల భయం పోగెట్టేందుకు పరీక్షల సీజన్‌లో ప్రధాన మంత్రి మోదీ ఏటా పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ ఇన్విటేషన్ పలికారు. 'పరీక్షల సీజన్ తిరిగి వచ్చేసింది. పరీక్షా పే చర్చ ఈ ఏడాది కూడా మీ ముందుకొస్తుంది. అయితే ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం. ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు. పరీక్ష పే చర్య కార్యక్రమానికి విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను స్వాగతిస్తున్నా. రండి.. ప్రధాని మోడీతో కలిసి ఒత్తిడిని తగ్గించుకుందాం. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10న ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది' అని తన ఎక్స్ ఖాతాలో వీడియో పోస్టులో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అందరికీ ఆహ్వానం పలికారు. కాగా ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు పరీక్ష పే చర్చ 2025 కార్యక్రమానికి బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొనున్నట్లు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. వీరిలో సద్గురు జగ్గీ వాసుదేవ్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణె, 12 ఫెయిల్ నటుడు విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో కనిపించనున్నారు. ఈ పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లో వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపేందుకు వస్తున్నారు.

## కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం..
## పైలెట్లకు తీవ్ర గాయాలు..



వైమానిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.

**ప్రమాదానికి కారణమిదేనా..**

విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..
## నలుగురు మావోలు మృతి

ఛత్తీస్‌గడ్ : వరుస ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.

# సర్పంచుల ఎన్నిక ఏకగ్రీవం కావాలి

-మొదటిపేజీ తరువాయి

ఆయా వర్గాల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఓ భారీ బహిరంగసభను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అనుకున్నారు. అయితే రాజ్యాంగపరమైన చిక్కులు ఉండటం వల్ల కులగణన ఆధారంగా రిజర్వేషన్ల చట్టం చేయడం సాధ్యం కాదు. అందుకే రేవంత్ రెడ్డి రాజకీయంగా రిజర్వేషన్లు ఇద్దామని సవాల్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర పార్టీలు ఇంకా స్పందించలేదు. ఖచ్చితంగా రిజర్వేషన్లు ఇస్తామన్నారు కాబట్టి చట్టబద్దంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కూడా పూర్తి చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చేయడంతో.. ఇక వర్గీకరణ ఆధారంగా ఉద్యోగ ప్రకటనలిస్తామని ప్రభుత్వం చెబుతోంది. మొత్తం గా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించేలా అటు కుల సమీకరణాలు.ఇటు రాజకీయ సమీకరణాలను కూడా చూసుకుని రేవంత్ రెడ్డి రంగంలోకి దిగుతున్నారు. అసంతృప్తి ఉన్న ఎమ్మెల్యేలను కూడా బహిరంగంగా మాట్లాడకుండా ట్యూన్ చేసుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన వారంతా పూర్తిగా ఎన్నికల మూడ్ లోనే ఉండనున్నారు. ఈ నెలలోనే ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేసే అవకాశం ఉంది.



### పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశమైంది. సీఎం, ఎమ్మెల్యేల ముఖాముఖిగా జరుగుతోన్న ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీప దాస్‌మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ భేటీలో పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాబోయే ఎన్నికల్లో కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలతో పాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపైనా చర్చిస్తున్నారుఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తున్నారు. బడ్జెట్ ప్రాధాన్యాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపైనా కూడా చర్చ జరగనుంది. ఎస్సీ వర్గీకరణ అమలు, స్థానిక సంస్థల్లో 42శాతం సీట్లు ఇస్తామనే హామీపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సీఎం సహా పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సమావేశాలు పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే వీటిపై ఫిబ్రవరి 1న సీఎం, పలువురు మంత్రులతో సమావేశమై అనేక అంశాలపై చర్చించారు.మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రుల శైలి చర్చనీయాంశమవుతోంది. నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్యలు బయటికి రావడం నష్టం చేకూరుస్తుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలతో అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా సమావేశం అయ్యారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రులతో మాట్లాడి సమన్వయం పెరిగేలా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు సైతం తాజా సీఎల్పీ సమావేశానికి హాజరు కావాలని అధికారులు ఆహ్వానం పంపారు. అయినప్పటికీ వారు చివరి నిమిషంలోనూ భేటీకి హాజరు కాలేదు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఇంకా విచారణలోనే ఉండడంతోనే వారు గైర్హాజరైనట్టు తెలుస్తోంది. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ఇది అత్యంత కీలకమైన శాసనసభాపక్ష సమావేశమని చెప్పారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై సీఎం కీలక సూచనలు చేస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యేలకే బాధ్యతలు ఇచ్చారని చెప్పారు.

### ఢిల్లీకి సీఎం

సీఎల్పీ మీటింగ్ తర్వాత సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. వీరితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెళ్లనున్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సమావేశంకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, కులగణనపై అధిష్టానానికి వివరించనున్నారు. వీటితోపాటు కాంగ్రెస్ ప్లాన్ చేసిన రెండు భారీ సభలకు ఆయన్ని ఆహ్వానించనున్నట్టు సమాచారం. బీసీ జనసభ, ఎస్సీ జనసభ అనే పేర్లతో ఈ 2 భేటీలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇకపోతే 2 రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్న సీఎం.. పలు కీలక అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# రేషన్ కార్డులకు నిబంధనల కిరికిరి

-మొదటిపేజీ తరువాయి

జోడింపు, మరణించిన వారి పేర్లు తొలగింపు..ఇలా రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది. జనవరి 26న మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశారు. ఇక కొత్త రేషన్ కార్డులకు మార్గం సుగుమం అయ్యిందని దరఖాస్తుదారులు భావించారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.కొత్త రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం నూతన నిబంధనలను అమలులోకి తెచ్చింది. 360 డిగ్రీ సాఫ్ట్వేర్ తో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను ఆధార్ కార్డు సాయంతో స్కాన్ చేస్తున్నారు. దీంతో దరఖాస్తుల ఆదాయ



వివరాలు, వారికి కారు ఉన్నా, ప్లాట్లు, ఇళ్లు ఉన్నా స్పష్టంగా తెలుస్తుంది. ఎక్కువ ఆదాయ వనరులు ఉన్న వారి దరఖాస్తులను అధికారులు తిరస్కరణ జాబితాలో పెడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు... ఆదాయ లెక్కింపు విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు మార్చి అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇటీవల మండలానికి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా వంటి పథకాలు అమలుచేశారు. కొత్త కార్డులు పొందిన వారికి వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం, ఇతర సరకులు పంపిణీ చేయనున్నారు. పదేళ్ల నుంచి కొత్త కార్డులు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ప్రజాపాలన, కుటుంబ సర్వేలో అనేక మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎంత మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

# 5 లక్షల మంది గులాబీ

**హైదారాబాద్ :** ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు ఇటీవల జనగామ బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రదర్శించిన ఉత్సాహమిది. అధికారం కోల్పోయాక ఇలాంటి స్టేట్‌మెంట్లు వివిధ సందర్భాల్లో ఇచ్చారు కేసీఆర్. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన బయటకు రాకపోయినా కేటీఆర్, హరీశ్ రావులు ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా.. వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా.. బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.ఆ క్రమంలో అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే కేసీఆర్‌పై చిర్రుబుర్రు లాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుం డటంతో ఇక కేసీఆర్ పనైపోయింది. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అయితే వారి అనుమానాలు పటాపంచలు చేస్తూ గులాబీబాస్ నిజంగానే ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చే పనిలో పడ్డారంట.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం కోల్పోయాక తొలిసారి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నట్లు పార్టీ వర్గాలు నమ్మకంగా చెప్తున్నాయి. ఏడాది పాలన తర్వాత కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు ఆయన బయటకు వస్తున్నారంట. బహిరంగసభను తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే నిర్వహించాలని కేసీఆర్ ఫిక్స్ అయ్యారంట. అందుకు తగిన ప్రాంగణం చూడాలని పార్టీ శ్రేణులకు ఆదిశించినట్టు తెలుస్తుంది.అధికారం కోల్పోయాక మాజీ ముఖ్యమంత్రి




పాల్గొననున్న గజ్వేలు బహిరంగ సభకు 5 లక్షల మందిని సమీకరించాలి గులాబీపార్టీ టార్గెట్‌గా పెట్టుకుందంట. మెదక్ జిల్లాలోని గజ్వేలు నియోజకవర్గంలో అంతమంది పట్టే సభా స్థలి కోసం పార్టీ వర్గాలు అన్వేషిస్తున్నాయంట. ఇక గజ్వేలులోనే సభ పెట్టడానికి కారణముందంటున్నారు. 5 లక్షల మందిని సభకు తరలించడం అంటే వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమే. అదీ ఎలాంటి పొలిటికల్ హడావుడి లేని తరుణంలో అంత మందిని సమీకరించాలంటే తడిసిమోపెడవుతుంది.వేరే చోట ఎక్కడైనా సభ పెడితే జనసమీకరణ కష్ట సాధ్యమవుతుంది కాబట్టి గజ్వేలునే సెలెక్ట్ చేశారంట. గజ్వేలు ఎమ్మెల్యేగా కేసీఆర్ మూడో సారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అది కాక గజ్వేలుని ఆనుకొని ఉన్న సిద్దిపేట ఎమ్మెల్యేగా మాజీ మంత్రి హరీష్‌రావు ఉన్నారు. దాంతో మామాఅల్లుళ్లు ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ల నుంచే మెజార్టీ జనాన్ని సమీకరిస్తే .. మిగిలిన ప్రాంతాల నేతలు అటు ఇటుగా వ్యవహరించినా పెద్దగా ఫరక్ పడదన్న ముందుచూపుతోనే గజ్వేలును ఎంపిక చేశారంట అందుకు అనుగుణంగానే సభ నిర్వహణకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోందట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యమే అజెండాగా ఈ సభను నిర్వహించాలని కారు పార్టీ భావిస్తోంది. ఇటీవల ఫాంహౌస్‌లో మాట్లాడినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం తీరును తాను ఇన్ని రోజులు మౌనంగా, గంభీరంగా చూస్తున్నానని.. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకున్న అలవాటని డైలాగ్ వేశారు. తాను పదేళ్లు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని ప్రాజెక్టుల గురించి వదిలేసి సంగమేశ్వర, బసవేశ్వర పనులు ఆగిపోయా యన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కూలిన కాళేశ్వరం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. దాంతో గజ్వేలు సభలో ఆయన ఏ సబ్జెక్టులపై ఫోకస్ పెడతారన్నది ఆసక్తి రేపుతోంది.అదలా ఉంటే ఉన్నట్టుండి కేసీఆర్ బయటకు రావడం. బహిరంగ సభ పెడతాను అనడం వెనక ఉన్న వ్యూహం ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. ఓవైపు పార్టీ ముఖ్యనేతలను కేసులు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి కేసీఆర్‌కు ఉచ్చు బిగుసుకునే పరిస్థితి కనిపిస్తుంది ? ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఢిల్లీ లిక్కర్ కేసు విచారణలో ఉండగానే.. మరో లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు వినిపిస్తుంది.. కేరళలో మద్యం కుంభకోణంలో సైతం కవిత ప్రమేయం ఉందని కేరళ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.పార్టీని నడిపిస్తున్న ముఖ్యనేతలు కేసులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో అసలే వరుస ఓటముల భారంతో కుంగి పోతున్న కారు పార్టీ క్యాడర్ మరింత ఢీలా పడిపోతుంది. మరోవైపు బ్రేకులు లేకుండా కొనసాగుతున్న వలసలు కార్యకర్తలను మరింత గందరగోళంలోకి నెడుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువైనా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. అది దృష్టిలో పెట్టుకునే కేసీఆర్ కాస్త లేట్ అయినా యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారంట. పార్టీ లీడర్స్‌ను, క్యాడర్‌ను యాక్టివ్ చేయడానికే కేసీఆర్ బహిరంగసభ ప్లాన్ అనే చర్చ నడుస్తోంది. ఎలాగైనా సరే బహిరంగ సభను సక్సెస్ చేసి పార్టీ శ్రేణుల్లో భరోసా నింపాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారంట. మరి చూడాలి గజ్వేలు సభతో ఆయనేం సాధిస్తారో?

## కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు. 90 శాతం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం

-మొదటిపేజీ తరువాయి

మరింత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు. ఈ మొత్తం బీసీ సర్వే ప్రక్రియలో పార్టీ, ప్రభుత్వపరంగా కాంగ్రెస్ అధినాయకత్వం చాలా సహకరించిందని అన్నారు.. అందుకు కృషి చేసిన ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు జాతీయ నాయకత్వానికి వేర్వురుగా లేఖలు రాశారు.

## ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఛాన్సలర్ ఎంపికలో నిపుణులు ఉండేలా పారదర్శకంగా ఉండాలని సూచించామని అన్నారు. తమ అభిప్రాయాలు యూజీసీకి సైతం చెప్పామన్నారు. మరో మంత్రి నితిన్ గడ్కరీను కూడా కలిసి సిరిసిల్లతో ముగుస్తున్న %సీఎ-365దీ%ను రైల్ కమ్ రోడ్ బ్రిడ్జి కట్టి కోరుట్ల వరకు పొడిగించాలని కోరామని కేటీఆర్ చెప్పారు.

### కేంద్ర మంత్రులతో కేటీఆర్ భేటీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సహచర ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు, డాక్టర్ బండి పార్ధసారథి రెడ్డి,మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభలో సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్ధసారథి రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి పార్లమెంట్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం గడ్కరీ, ధర్మేంద్రలతో భేటీ అయ్యారు.తెలంగాణలో ప్రధానమైన పలు రోడ్లను మరింత విస్తృత పర్చేందుకు, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.అలాగే, వారు మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యా శాఖ) మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు తెలంగాణకు ఐఐఎంను వెంటనే మంజూరు చేయాలని,పలు ట్రిపుల్ ఐటీలు,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలలను నెలకొల్పాలని కోరారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి కేంద్ర మంత్రులు గడ్కరీ, ధర్మేంద్రలకు పుష్పగుచ్చాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారి వెంట పార్టీ ప్రముఖులు బాల్క సుమన్, డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, ఆంజనేయులు గౌడ్,వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు చెప్పిన అంశాలు,కోరిన పనుల పట్ల కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు.

## కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

**హైదరాబాద్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు.తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ.. కొంతమంది కావాలనే పనిగట్టుకుని మరీ.. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజమని అభిప్రాయపడ్డారు. తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనే త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటనని ఈటల రాజేందర్ హెచ్చరించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈటల రాజేందర్.. కీలక విషయాలు వెల్లడించారు. మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా అంటూ.. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈటల తనదైన శైలిలో స్పందించారు. తామంతా బాధ్యత ఉన్న రాజకీయ నేతలుగా చెప్పుకొచ్చిన ఈటల.. ఇదేమీ పిల్లల ఆట కాదన్నారు. వాళ్ల పార్టీ వాళ్లది, తమ పార్టీ తమదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే తన లక్ష్యమని ఈటల స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని పేర్కొన్న ఈటల రాజేందర్.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ జరిపిన కులగణనలో కూడా శాస్త్రీయత లేదంటూ విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూప్ తీసుకొచ్చారన్నది తప్పుడు వాదన అని.. నిజానికి ఆతకుముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూప్‌లో ఉన్నాయని ఈటల వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిష్పక్షపాత దృష్టి, చిత్తశుద్ధి, సరైన ప్రణాళిక ఏమీ లేదన్నారు.ఒక కమిషన్ ఏర్పాటు చేసి.. దానికి చట్టబద్ధత కల్పించి, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించాకే జనగణన చేయాలని ఈటల రాజేందర్ సూచించారు. ఇలాంటివేవీ చేయకుండా కులగణన పేరిట ప్రజలను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అవగాహన లేనివారు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఇది ప్రజలకు ఎటువంటి మేలు చేసే కార్యక్రమం కాదని ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు.

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ

**ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు**

**అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం**

**ఈ షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని**

తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఈ అంశంపై ప్రశ్నించని ఎమ్మెల్యేల పని ప్రజలే చూసుకుంటారని మల్లన్న వ్యాఖ్యానించారు.

ఈ షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. తన చర్యలు పార్టీకి నష్టం కలిగించకూడదని వివరణ ఇవ్వాలని కోరింది. మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసులు, పార్టీ విధానాల అనుసరణ, వ్యక్తిగత అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం వంటి చర్యలను తప్పుగా ప్రస్తావించింది. ఈ క్రమంలో పార్టీ తక్షణం చర్య తీసుకొని, కార్యాచరణలపై సమీక్షను ప్రారంభించింది. మల్లన్న అయితే, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పు లేదని అంటున్నారు.

## సంపాదకీయం

# మత్తులో జోగుతున్న బాల్యం

ముక్కుపచ్చలారని చిన్నారులు పట్టుతప్పుతున్నారు. మత్తులో తడబడుతున్నారు. మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారు. ఒక్కసారే కదా.. అంటూ మొదలయ్యే మత్తు అలవాటు క్రమంగా జీవితాన్ని అంధకారం చేస్తోంది. మద్యం, గంజాయి, వైట్‌నర్ తదితర వాటికి అలవాటైనవారు చదువు, ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు మానసిక క్షోభ కలిగిస్తున్నారు. ఉన్నతస్థాయికి చేరాల్సిన బిడ్డలు డ్రగ్స్ పంజరంలో చిక్కడం చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల వెలుగుచూసిన సంఘటనలు డ్రగ్స్ బెడద తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో మూడు నెలల క్రితం రూ. 8.5 కోట్ల విలువైన ఎంఫిటమైన్ మత్తుమందు దొరకడం నివ్వెరపరిచింది. చిన్నపిల్లలకు గంజాయి అలవాటుచేసి, ఆపై వారితోనే దాన్ని అమ్మిస్తున్న ముఠా యాంటీ నార్కోటిక్ సెల్‌కు పట్టుబడింది. 2018 2022లో దేశవ్యాప్తంగా డ్రగ్స్ కేసుల్లో 5.13 లక్షల మంది అరెస్టు అయితే, 1.48 లక్షల మందికి మాత్రమే శిక్షలుపడ్డాయి. 2019 లో కేరళలో 4,709 కేసులు నమోదయ్యాయి. తూర్పు ఢిల్లీ పురపాలక పాఠశాల్లోని 8 నుంచి 11 ఏళ్లలోపు పిల్లల్లో ప్రతి ఆరుగురిలో ఒకరు మత్తులో జోగుతున్నారని అధికారిక అధ్యయనాలు తేల్చాయి. ఎయిమ్స్ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో హైదరాబాదు, బెంగళూరు, ముంబై, లక్నో, చండీగఢ్, ఇంఫాల్ తదితర పది నగరాల్లో సాగిన సర్వేలోనూ కలవరపరిచే అంశాలెన్నో వెల్లడయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల్లో పది శాతానికి పైగా గంజాయి, నల్లమందు, మద్యం, పొగాకుకు అలవాటుపడ్డారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీన్యాబ్) దర్యాప్తులో పలు ఉదంతాలు బయటపడ్డాయి. తాజాగా 40 వేల మందికిపైగా డ్రగ్స్ వినియోగదారులను అధికారులు గుర్తించారు. అందులో గత ఏడు నెలల కాలంలోనే సుమారు ఆరు వేల మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులు, విక్రేతలతో పాటు వాటికి అలవాటుపడి భవిష్యత్తును పాడుచేసుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగులను గుర్తించేందుకు టీజీన్యాబ్ రంగంలోకి దిగింది. పెడ్లర్ల నుంచి సేకరించిన సమాచారంతోపాటు ర్యాండమ్‌గా పరీక్షలు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మందికిపైగా గుర్తించింది. వారికి కౌన్సిలింగ్ ఇస్తూ మత్తునుంచి బయటపడేలా తోడ్పాటునిస్తోంది. అయితే ప్రతి వంద మందిలో తొంభై మంది మిత్రుల ప్రోద్బలంతోనే మొదటిసారి గంజాయి తాగామని, తరువాత క్రమంగా అలవాటుగా మారిందని తెలిపారు. నిషేధిత ఉత్పత్తులను అలవాటు చేయడానికి, విక్రయించడానికి అసాంఘిక శక్తులు పాఠశాలలను లక్ష్యంగా చేసుకోవడంతో విద్యార్థులు నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుపోతున్నారు. మాదకద్రవ్యాలను ఉచితంగా రుచి చూపిస్తూ చిన్నారులను నెమ్మదిగా ఈ రొంపిలోకి దింపుతున్నారు. పిల్లలను క్రమేణా వాటికి బానిసలను చేసి, సరఫరాదారులుగా మార్చుతున్నారు. హైదరాబాద్‌లో 20 పాఠశాలలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు ఒక ముఠా మాయవలలో చిక్కినట్లు లోగడ వెలుగులోకి వచ్చింది. చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిది నుంచి పదో తరగతిలోపు విద్యార్థుల బ్యాగుల్లో ఈ సిగరెట్లు, మత్తు చాక్లెట్లు దొరికిన ఉదంతాలు గతంలో ఉన్నాయి. హైదరాబాద్ వంటి పలు నగరాల్లో మద్యం తాగిన అనుభూతినిచ్చే చాక్లెట్లు లభ్యమవుతున్నాయి. గంజాయితో పాటు రంగుల్లో కలిపే రసాయనాలు, జిగుర్ల వంటి వాటిని సేవిస్తూ ఎంతోమంది బాలలు తమ ఆరోగ్యాలను గుల్ల చేసుకుంటున్నారు. అబ్బాయిలతోపాటు అమ్మాయిలు కూడా ఈ మహమ్మారికి బానిసలవుతూ పట్టుబడుతున్నారు. గత ఏడాది పాఠశాల పిల్లలకు గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద లభించిన జాబితాలో 70 మంది విద్యార్థులుండగా, వారిలో 25 మంది 9, 10 శాతం ఉన్నత చదువులు, ఉద్యోగాలు చేస్తున్న యువతులు, మహిళల నంబర్లు ఉన్నాయి. నోటీసులిచ్చేందుకు ఫోన్ చేసినప్పుడు తమ బిడ్డల్ని సరిదిద్దుకునే అవకాశం ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులు ప్రాధేయపడ్డారు. విషయం బయటకు పొక్కితే పరువు పోతుందనే భయంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. తెలిసీ తెలియని వయసులో దుష్పరిణామాలను ఊహించలేని మనసు నిషా గుప్పిట్లో పసిడి రెక్కల బాల్యం ఛిద్రమవుతోంది. బడి పిల్లలే లక్ష్యంగా ప్రాంతాలకు అతీతంగా జడలు విప్పుకున్న నిషా వ్యాపారం తల్లిదండ్రులను వణుకుపుట్టిస్తోంది. తాము తీసుకెళ్లేది మత్త పదార్థమని వారికి తెలియదు. వాడితే కలిగే దుష్పరిణామాల గురించి ఆలోచనే లేదు. పొట్లాల్లో నింపి ఇస్తారు. చెప్పిన ప్రాంతానికి తీసుకెళ్లి ఇచ్చేస్తారు. ఇదీ నగరాల్లో గంజాయి రవాణాలో మైనర్ల పాత్ర. ఎవరికీ అనుమానం రాకుండా, పోలీసు తనిఖీలు తప్పించుకునేలా చిన్నారులతో కొంతమంది ఇలా చేయిస్తున్నారు. క్రమక్రమంగా పిల్లలు కూడా వీటికి అలవాటు పడుతున్నారు. నల్లమందు, గంజాయి, కొకైన్, ఇన్‌హ్యాలెంట్స్ (పెయింట్స్ థిన్నర్స్, డ్రైక్లీనింగ్ ఫ్లూయిడ్స్, హెయిర్ స్ప్రే, డియోడ్రెంట్స్, స్ప్రే పెయింట్స్) వాడకంలో పిల్లలు భాగస్వాములవుతున్నారు. ఇన్‌హ్యాలెంట్స్ వాడకంలో పెద్దల కంటే పిల్లలే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని పెద్దల్లో 0.58%, పిల్లల్లో ఏకంగా 117% వాడుతున్నారు. పిల్లల్లో గంజాయి పీల్చుతున్న వారు 0.9% ఉంటే పెద్దల్లో 3.3% ఉన్నారు. నల్లమందు వినియోగిస్తున్న వారిలో పిల్లలు 1.8%, పెద్దలు 2.1% ఉన్నారు. మత్తుమందుల వాడకంలో పిల్లలు 0.58% ఉంటే, పెద్దలు 1.21% మంది ఉన్నారు. డ్రగ్స్ తీసుకుంటున్న వారిలో దేశంలోనే పంజాబు అగ్రస్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా గంజాయి సేవిస్తున్న వారి సంఖ్య 3.1 కోట్లు ఉంది. నల్లమందును దేశవ్యాప్తంగా 2.3 కోట్లు, మత్తుమందును 1.3 కోట్ల మంది వినియోగిస్తున్నారు. నాలుగైదు ఈశాన్య రాష్ట్రాల్లో అత్యధికంగా గంజాయి, నల్లమందు, మత్తుమందుల వాడకం తీవ్రస్థాయిలో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మత్తుమందు తీసుకున్న వారిలో మెదడులోని న్యూక్లియర్ అకెంబెన్స్‌ను ప్రేరేపిస్తుంది. దీంతో ఎక్కడలేని సంతోషం, అవధుల్లేని ఆనందం కలుగుతుంది. మళ్లీమళ్లీ అవి కావాలని మెదడు ప్రేరేపిస్తుంది. డీఎడిక్షన్ కేంద్రాలను పటిష్టవంతం చేసి బాధితులను మామూలు వ్యక్తులుగా తీర్చిదిద్దాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తుండాలి. ఏమాత్రం అనుమానం వచ్చినా వారిపై నిఘా వేసి ఉంచాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలి.

# తెలుగు సాహితీ పితామహుడు

ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి. చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది– కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు. చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి. వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 – ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్త ఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను




గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే. కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్ధరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చు కొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు. శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణి మంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930) లో 'బాలభాష' అనే పేరుతో ప్రచురించారు. ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసన పరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

# కోరిన కోర్కెలు తీర్చే నారసింహుడు



శ్రీ నరసింహస్వామి లక్ష్మీ సమేతుడై కొలువు దీరిన తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమి నుండి మాఘ బహుళ పాడ్యమి వరకు నవాహ్నికంగా స్వామి వారిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా మాఘశుద్ధ దశమి నాడు స్వామి వారికి కల్యాణోత్సవం వైభవంగా జరిపిస్తారు. తూర్పు గోదావరి జిల్లాలో మూడు పాయలుగా చీలిన గోదావరి నది పాయ వశిష్ఠ గోదావరి అంతర్వేది లో వద్ద బంగాళా ఖాతంలో సంగమి స్తుంది. అంతర్వేది త్రికోణా కారపు (లంక) దీవిలా వుంది. ఇక్కడ ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి పుణ్య తీర్థం భక్తుల కోర్కెలు తీర్చే పుణ్య క్షేత్రం...వశిష్టా నది సముద్రంలో కలిసే ప్రాంతం నుండి మొదలయ్యే అంతర్వేది సముద్రతీరం దాదాపు నాలుగు కిలో మీటర్ల మేర ఉంటుంది. లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం పరిసర ప్రాంతము లలో, అంతర్వేది గ్రామంలో, సముద్రతీరానికి వెళ్ళు రహదారిలో క్షేత్ర పాలకుడు నీలకంఠేశ్వర స్వామి, విఘ్నే శ్వర స్వామి, అభయాంజనేయ స్వామి, షిర్డీసాయి ఆలయాలు, గ్రామ దేవతల ఆలయాలు ఉన్నాయి. గోదావరీ నదికి ఒక వేపు ఉన్న "సఖినేటి పల్లి" మండలానికి చెందిన "అంతర్వేది" తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. అటు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కు సమీపంలో వుంది. గోదావరి దాటి అంతర్వేది చేరుకోవచ్చు. సముద్ర తీరాన ఉన్న ఈ ఆలయం ఎంతో విశిష్టతను సంతరించు కుంది. ఇది దక్షిణ కాశిగా పేరు పొందింది. సూతమహాముని అంతర్వేదిని గురించి శౌనకాది మహర్షులకు చెప్పినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఒకసారి బ్రహ్మ రుద్ర యాగం చేయాలని సంకల్పించి యాగానికి వేదికగా ఈ ప్రదేశాన్ని ఎన్నుకుని శివలింగాన్ని ప్రతిష్ఠిం చాడు. అందుకే ఈ ప్రదేశానికి అంతర్వేది అనే పేరు వచ్చింది అని చెబుతారు. వశిష్టమహర్షి ఇక్కడ యాగం చేసిన కారణంగా ఇది అంతర్వేదిగా ప్రసిద్ధి చెందింది. హిరణ్యాక్షుని కుమారుడైన రక్తావలోచనుడు అనే రాక్షసుడు ఈ వశిష్ట గోదావరి ఒడ్డున అనేక సంవత్సరాలు తపస్సు చేసి శివుని అనుగ్రహంతో వరం పొందుతాడు. ఆ వరం ప్రకారం రక్తావలోచనుని శరీరం నుండి కింద పడిన రక్తపు బిందువుల నుండి మరికొంతమంది అతి బలవంతులైన రక్తావలోచ నులు ఉద్భవిస్తారు. ఆవరగర్వంతో యజ్ఞయాగాలు చేసే వారిని, గోవుల ను హింసించేవాడు. ఒక సారి విశ్వామిత్రుడికి, వశిష్ఠుడికి జరిగిన సమరంలో రక్తావలో చనుడు విశ్వామిత్రుని ఆజ్ఞపై వచ్చి భీభత్సం సృష్టించి, వశిష్ఠుడి నూరు గురు పుత్రులను సంహరించాడు. వశిష్ఠ మహర్షి శ్రీమహావిష్ణువుని ప్రార్థించగా విష్ణుమూర్తి లక్ష్మీ సమేతుడై నరహరి అవతారంతో రక్తావలోచనుడుని సంహరించ డానికి వస్తాడు. నరహరి ప్రయో గించిన సుదర్శన చక్రంతో రక్తావ లోచనుడి శరీరం నుండి రక్తం పడిన ఇసుక రేణువుల నుండి వేలాది మంది రాక్షసులు జన్మిస్తారు. నరసింహుడు ఈ విషయం గ్రహించి తన మాయాశక్తిని ఉపయోగించి రక్తావలోచనుని శరీరం నుండి పారిన రక్తం నేలపై పడకుండా చేస్తాడు. అది రక్తకుల్య అనే నదిలోకి ప్రవహించేటట్లు చేసి రక్తావ లోచనుడిపై సుదర్శన చక్రాన్ని ప్రయోగించి సంహరిస్తాడు. ఈ రాక్షస సంహారం తర్వాత వశిష్ఠుని కోరికపై నరహరి ఇక్కడ లక్ష్మీనృసింహస్వామిగా వెలిశాడని ప్రతీతి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతా సమేతుడే లక్ష్మణ, హనుమంతు లతో కూడి వశిష్టాశ్రమాన్ని, లక్ష్మీ నరసింహమూర్తిని దర్శించి, సేవించి నట్లు ఇక్కడే కొన్ని రోజులు నివసిం చినట్లు శిలా శాసనాలవల్ల తెలు స్తోంది. ద్వాపర యుగంలో అర్జును డు తీర్థయాత్రలు చేస్తూ 'అంతర్వే ది' దర్శించినట్లు చేమకూర వెంకటకవి తన 'విజయయ విలాసము'లో, శ్రీనాథ కవిసార్వ భౌముడు 'హరి విలాసం'లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ ఆలయం 300 ఏళ్ళకు పూర్వం నిర్మించినట్లు తెలుస్తోంది. పల్లవుల చే నిర్మితమైన తొలి ఆలయం శిథిలమైపోగా మళ్ళీ ఈ ఆలయా న్ని నిర్మించారని తెలుస్తోంది. ఈ ఆలయం మొగల్తూరు రాజ వంశీకుల ఆధీనంలో ఉండేది. నేడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో నడుస్తోంది. మాఘ శుద్ధ దశమి నాడు లక్ష్మీ సమేతుడైన నృసింహస్వామి దివ్య కల్యాణ మహోత్సవం జరిగిన తర్వాత రోజైన ఏకాదశి నాడు లక్ష్మీ సమేత నృసింహస్వామి నవ వధూవరులై అంగరంగ వైభవంగా రథయాత్ర చేస్తారు. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుని శరాఘా తానికి కుప్పకూలిన భీష్మ పితామ హుడు ఉత్తరాయణ పుణ్యకాలం కోసం అంపశయ్య మీద ఎదురు చూశాడు. (రథ) సప్తమి, (భీష్మ) అష్టమి, (మధ్వ ) నవమి, (బ్రహ్మో త్మక) దశమి, (భీష్మ) ఏకాదశి రోజుల్లో రోజుకొక్కటి చొప్పున పంచప్రాణాలు వదిలాడని పురాణగాథ. అందుకే ఈ ఏకాదశిని భీష్మ ఏకాదశి అని, అంతర్వేది తీర్థ ఏకాదశి అని అంటారు. ఈ ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తారు. ఆలయానికి దూరంగా వశిష్టానదికి దగ్గరగా విశాలమైన స్థలంలో కళ్యాణ మండపం నిర్మించారు. వేలమంది స్వామివారి కళ్యాణం తిలకించే ఏర్పాటు చేసారు. కళ్యాణం అనంతరం ఏకాదశి రోజున రథోత్సవం నిర్వహిస్తారు.


# మంథని వాసికి వరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

**– డాక్టరేట్ అందుకున్న కావటి సతీష్**



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కావటి సతీష్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్య కిషన్ రావు పర్యవేక్షణలో ఒగ్గు మందెచ్చు కళారూపాల సాహిత్యం సమ పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. సతీష్ ప్రాథమిక విద్యాభ్యాసం మంథనిలో పూర్తిచేసి పీజీ ఎంఏ తెలుగు ఎంట్రన్స్ లో ఐదవ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి పిహెచ్ డి కూడా సాధించాడు. 10 జాతీయ సెమినార్లు ఐదు అంతర్జాతీయ సెమినార్ లలో పత్ర సమర్పణ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడిగా పోరాటం చేసి తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేసి పోలీస్ కేసులను కూడా ఎదుర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద ఒగ్గు కళాకారుల కుటుంబానికి చెందిన స్వర్గీయ కావటి మల్లయ్య రాజమ్మ దంపతులకు ఆరుగురు సంతానంలో సతీష్ ఐదవ సంతానం. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు. ఒగ్గు కథకుల కుటుంబంలో జన్మించి ఒగ్గు కథలోనే పీహెచ్డీ చేసిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన చదువుకు సహకరించిన తన తల్లిదండ్రులు, అక్క బావ లకు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్లు ఆచార్య కిషన్ రావు, సాగే కమలాకర్ శర్మ, కాసిం, సూర్య ధనుంజయ్, రఘు, విజయలక్ష్మి, వైస్ ఛాన్సులర్ నిత్యానందరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. కావటి సతీష్ కు డాక్టరేట్ రావడం పట్ల ఓయూ జేఏసీ నేతలు స్నేహితులు బంధువులు, ఒగ్గు కళాకారులు, కన్నాల గ్రామస్తులు , మంథని వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# కమాన్ పూర్ మండలంలో ఎంపీటీసీ స్థానాల జాబితా ..?



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలో ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ.. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నోటీసు బోర్డులో తుది జాబితాను ఎంపీడివో అధికారికంగా ప్రకటిస్తూ.. అంటించారు. ఆ జాబితాలో.. కమాన్ పూర్ ఎంపీటీసీ స్థానాలు ఏమిటి.. వాటి పరిధిలో గల గ్రామ పంచాయతీలు ఎన్ని.. అలాగే వార్డుల సంఖ్య ఎంత .. 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా వివరాలు వెల్లడించారు. కమాన్ పూర్ మండలంలో 2011 జనాభా లెక్కల ప్రకారంగా 25,005 జనాభా ఉన్నట్లు ప్రకటించారు. గుండారం ఎంపీటీసీ స్థానం పరిధిలో గుండారం గ్రామ పంచాయతీ పరిధిలో 10 వార్డులు, పేరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 8 వార్డులు, , గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 8 వార్డులు కలవు. (గుండారం ఎంపిటీసీ స్థానం పరిధిలో 4292 జనాభా కలదు).జూలపల్లి ఎంపీటీసీ –1 స్థానం పరిధిలో జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 7 వార్డులు కలవు. ( జూలపల్లి –1 ఎంపిటీసీ స్థానం పరిధిలో 3213 జనాభా కలదు)జూలపల్లి ఎంపీటీసీ – 2 స్థానం పరిధిలో మరో మిగితా 7 వార్డులు కలవు.

( జూలపల్లి – 2 ఎంపీటీసీ స్థానం పరిధిలో 3090 జనాభా కలదు)కమాన్ పూర్ ఎంపీటీసీ –1 స్థానం పరిధిలో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 8 వార్డులు కలవు.

( కమాన్ పూర్ ఎంపీటీసీ –1 స్థానం పరిధిలో 4109 జనాభా కలదు)కమాన్ పూర్ ఎంపేటీసీ – 2 స్థానం పరిధిలో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మిగితా 6 వార్డులు, సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని 8 వార్డులు కలవు. ( కమాన్ పూర్ ఎంపీటీసీ –2 స్థానం పరిధిలో 4011 జనాభా కలదు)పెంచికల్ పేట్ ఎంపీటీసీ స్థానం పరిధిలో పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని 10 వార్డులు, నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని 10 వార్డులు కలవు.

(పెంచికల్ పేట్ ఎంపీటీసీ స్థానం పరిధిలో 3737 జనాభా కలదు)రొంపకుంట ఎంపీటీసీ స్థానం పరిధిలో రొంపకుంట గ్రామ పంచాయతీలో గల 10 వార్డులు కలవు.

( రొంపకుంట ఎంపీటీసీ స్థానం పరిధిలో 2553 జనాభా కలదు).అధికారులు స్థానిక సంస్థలకు సంబందించిన ఎన్నికల ప్రక్రియకు సంబందించిన ఎంపీటీసీ స్థానాలు ప్రకటించి.. జాబితా.. వెల్లడించడం తో త్వరలి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించడానికి సంసిద్దంగా ఉన్నట్లు స్పష్టమవుతుంది.

# ఎస్సీ వర్గీకరణలో నేతకానీలకు తీవ్ర అన్యాయం

**15 లక్షల పైన ఉన్న నేతకానీలను కేవలం లక్షా ముప్పై వేల అని చూపడం దారుణం**

**రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణలో పునరాలోచన చేయాలి**

**నేతకాని జీవన స్థితిగతులపై అధ్యయనం చేయాలి**

**జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):** ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నేతకాని కులస్తులను తీవ్రంగా అవమానించి తీవ్రంగా అన్యాయం చేసిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆరోపించారు. నేతకానీ సంఘం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పేగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయాన్ని నిన్నటి క్యాబినెట్లో ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 15 లక్షల పైగా ఉన్న నేతకానిలను కేవలం ఒక లక్షా ముప్పై వేల జనాభా గా చూపించడం దారుణమన్నారు. వర్గీకరణకు తాము వ్యతిరేకం కామని, వర్గీకరణ అనివార్యమైతే జనాభామాస ప్రకారం ఎవరికీ ఎంత వాటర్ రావాలో దాన్ని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి వర్గీకరణ చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు . వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు కేవలం సలహా మాత్రమే ఇచ్చిందని, దాన్ని బూచిగా చూయించి తప్పులతడకల సర్వేలతో వర్గీకరించి నేతకానిలను అవమానించారని మండిపడ్డారు. నేతకానిలు ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడం వల్ల భూమిపై హక్కు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, చదువుకున్న ఉద్యోగాలు రాక నేతకానిలు ఇంకా ఈ 77 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు బీసీల జనాభాను కూడా తక్కువగా చూపించారని, ఎక్కువ జనాభా కలిగిన కులాలను తక్కువగా తక్కువ జనాభా కలిగిన కులాలను ఎక్కువగా జనాభా ఉన్నట్లుగా చూయించడం సరికాదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన జనకులగణన సర్వే రిపోర్ట్ బయటపెట్టాలన్నారు. అప్పుడే ఏ కులం ఎంతమంది ఉన్నారనేది తేటతెల్లమవుతుందన్నారు. నేతకాని మహర్ సమాజం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తుందని, రాజ్యాంగ రక్షణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరూ ఏకం కావాలని అందరూ సమానత్వంతో బ్రతకాలని కోరుకున్నట్లు తెలిపారురాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయంలో పునరాలోచన చేసి, కులగలను విషయంలో ప్రత్యేక అధికారిని నియమించి వారి వారి జీవనస్థితిగతులను అధ్యయనం చేసి వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ పెంచాలని కోరారు. లేనియెడల ప్రజా సఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నేతకానీల హక్కుల సాధనకు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నేతకాని మహర్ ముఖ్య నాయకులతో నేతకానిల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నేతకానీలు, నేతకానీ ఉద్యోగస్తులు, యువకులు, అంబేద్కర్ వాదులు, మహిళా నాయకులు, నేతకాని ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ , పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్, కుమ్మరి యువరాజ్, కామెర పద్మ, మాదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా...





**భరోసా సెంటర్ వార్షికోత్సవ సందర్భంగా బాధితులకు ఆర్థిక సహాయం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరా కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ హాజరై బాధితులతో మాట్లాడి వారికీ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాటాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావ రణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు.లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాల కు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, మల్లేష్ లు, భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాటారం లో ఘోర రోడ్డు ప్రమాదం

**– ఇసుక లారీల వలన ఆగని ప్రమాదాలు**

**– ప్రమాదంలో రెండు కాళ్ళ కి తీవ్ర గాయాలు**

**– హనుమకొండ హాస్పటల్ కి తరలింపు**



**అగ్నిధార న్యూస్ మంథని :** భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కాటారం మండలంలోని సబ్ స్టేషన్ పల్లి కి చెందిన తోట రవి అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళుతుండగా కాళేశ్వరం నుండి భూపాలపల్లికి వెళ్తున్న ఇసుక లారీ బైకును ఢీకొట్టడంతో తోట రవి అనే వ్యక్తి కింద పడిపోగా అతని కాళ్లు పై నుండి లారీ టైరు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన రవిని వెంటనే హనుమకొండ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలిసిన తోట రవి బంధువులు చౌరస్తాలో బైటాయించి ఆందోళనకు దిగడంతో మూడు వైపుల రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ అవటంతో పోలీసులు పరిస్థితిని అదుపు చేస్తు ట్రాఫిక్ అంతా క్లియర్ చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బీసీ సామాజిక వర్గ రిజర్వేషన్ హర్షనీయం



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుల గణన బిల్లులో భాగంగా బీసీ సామాజిక వర్గానికి 42% రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమని పెద్దపెల్లి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత మాదిగ ఉపకులాల వర్గీకరణ మంత్రి మండలి ఆమోదించడం, బీసీలకు రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. బీసీ, మాదిగ ఉపకులాలకు అండగ నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.

# భారత సైన్యంలో చేరడానికి సదావకాశం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** భారత సైన్యంలో చేరడానికి సదవకాశమని కమాన్ పూర్ గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశి మల్ల సుధాకర్ అన్నారు.

గురువారం కమాన్ పూర్పోలీసు అధికారులు భారత సైన్యంలో చేరడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ.. చేరే వారి అర్హత10వ తరగతి ఉత్తీర్ణతతో 166 సెం.మీ ఎత్తు ఉండాలన్నారు. 55 కిలోల బరువుతో పాటు 17 సంవత్సరాల 6 నెలల నుండి 21 సంవత్సరాల వరకు (20 ఫిబ్రవరి 2004 నుండి 20 ఆగస్టు 2007 వరకు వయస్సు)కలిగి ఉండాలన్నారు. ఆధార్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజు 4 ఫోటోలు, పదవ తరగతి మెమో జిరాక్స్, కుటుంబ రేషన్ కార్డు ప్రతులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్, ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ ,హెడ్ కానిస్టేబుల్ బాబన్న , లెక్చరర్లు తిక్క రమేష్, డాక్టర్ జాలిగం రమేష్, బండ భీమయ్య, ము%శీ%జ%శీ% బాబూరావు, వావిలాల హేమచధర్, లైబ్రేరియన్ కె. నగేష్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు ఆస్తులు వాపస్

**కుమారులు పట్టించుకోవడం లేదని సీపీ కి పిర్యాదు చేసిన తల్లితండ్రులు**





**అగ్ని ధార న్యూస్,( రామ గుండం):** రామ గుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మ అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి గారికి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ గారు, వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.

# ఘనంగా జరిగిన జాకబ్ వర్ధంతి.



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ప్రజాకళాకారుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో నాయకులు,కళాకారులు,కళాభిమానులు జాకబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ జాకబ్ 45 సంవత్సరాల పాటు కవిగా,కళాకారుడిగా జన చైతన్యానికి పాటుపడినారని కొనియాడారు,సింగరేణి బిడ్డగా గని కార్మికుల సమస్యలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కూలీలు,పేదప్రజల సమస్యలను కూడా జోడించి వందలాది కళా ప్రదర్శనలు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించినాడని ఆయన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ప్రజా కళాక్షేత్రంలో జాకబ్ లేనిలోటు తీర్చలేనిదన్నారు.జాకబ్ స్మారకంగా నిర్మాణమౌతున్న విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్ లు హాజరై ప్రసంగించారు, కళాకారులు దయా నర్సింగ్,జనగామ రాజనర్సు లు జాకబ్ ను స్మరిస్తూ గీతాలాపన చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మార్కాపురి సూర్య,రేణికుంట్ల ప్రీతం,పడాల కనకరాజు, మాటేటి శంకర్,యం.డి.గౌస్,సుందర్ రాజ్,జగన్,అప్పాల పోశం, సత్యనారాయణ, జైపాల్ రెడ్డి,చంద్రపాల్,తొడుపునూరి రమేష్ కుమార్, తదితరులు పాల్గొని జాకబ్ కు నివాళులర్పించారు.

# సీసీ కెమెరాల ఏర్పాటులో మేము సైతం

### స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

### మందమర్రి ఎస్సై రాజశేఖర్



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 6.:** మందమర్రి పట్టణంలోని స్థానిక అన్నపూర్ణ టిఫిన్ సెంటర్లో , హోటల్ యాజమాన్యంగురువారం రోజున, నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నాలుగు సీసీ కెమెరాలు రెండు సీసీ కెమెరాలు రహదారిని కవర్ చేసే విధంగా.. ఏర్పాటు చేసినందుకు, స్థానిక ఎస్సై రాజశేఖర్ టిఫిన్ సెంటర్ యాజమాని వెంకన్న ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ... ప్రజలు తమ స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, వ్యక్తిగత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న క్రమంలో, కనీసం ఒక్క కెమెరా అయినా బయట ప్రదేశాన్ని, రోడ్డును కవర్ చేసే విధంగా ఉండాలని ప్రజలను కోరారు.

# భారత క్రీడారత్న అవార్డు గ్రహీతను ఘనంగా.. సన్మానించిన స్థానికులు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 6. :** మందమర్రి పాత బస్టాండు ప్రాంతానికి చెందిన, అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పఠాన్ జమీల్ ఖాన్ కు, ఇటీవల భారత క్రీడారత్న అవార్డు స్వీకరించిన సందర్భంగా.. మందమర్రి పాత బస్టాండ్ లో స్థానికులు జమీల్ ఖాన్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఆకాంక్షించారు. అలాగే మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ జమీల్ ఖాన్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. గుడికందుల రమేష్, కనకయ్య గౌడ్, హృదయరాజ్, అంకం రాజ్ కుమార్, శ్రీధర్, సాగర్, రవి, మహేష్, స్వామి, భూషణ్,పోశం, చంద్రకాంత్ స్థానికులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణం 21వ వార్డు నందిమల్ల గడ్డ కు చెందిన నందిమల్ల తిరుపతయ్య కూతురు సహస్ర ప్రధానం కార్యక్రమ వేడుక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి21 వ వార్డు కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ హాజరై సహస్రను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు అయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వార్డ్ మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ గంధం నీలమ్మ గంధం కళ్యాణి పాల్గొని పెళ్లికూతురు సహస్ర ను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీకీ సిద్ధం

### జిల్లా బిజెపి అధ్యక్షులు నారాయణ

**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా :** రాబోయే స్థానిక ఎన్నికలపై చర్చించడానికి ఈరోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని జిల్లావ్యాప్తంగా సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేయడానికి అభ్యర్థులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

అందులో భాగంగా జిల్లా స్థాయి, అసెంబ్లీ స్థాయిలో ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీలు మండల ఇంచార్జులను నియమించి మొదటగా పోలింగ్ బూత్ స్థాయిలో సమావేశాలు,శక్తి కేంద్రం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి పోటీచేసే ఆశావావుల అభ్యర్థనలను తీసుకోవాలని పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ తరపున అండగా ఉంటామని భరోసానివ్వాలని నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రతి పోలింగ్



బూత్ కేంద్రం నుంచి పదిమంది సభ్యులతోపాటు మండల,జిల్లా కమిటీలు, మోర్చాల కమిటీలు సెల్ కన్వీనర్ పూర్తిస్థాయిలో పాల్గొనేలా జిల్లాస్థాయిలో స్థానిక ఎన్నికలపై సమరభేరి సభను నిర్వహిస్తామని ఆ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గార్లచే స్థానిక ఎన్నికలకు సమరశంఖం పూరించనున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రెండవ పర్యాయం నియమితులైననారాయణ ను ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర సమన్వయకర్త చిత్తారి ప్రభాకర్ మహిళా మోర్చా రాష్ట్ర సహ కోశాధికారి జ్యోతి రమణ జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి ఏ.సీతారాములు జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుణ్ణికి ఆర్థిక సహకారం అభినందనలు తెలిపిన మాజీ మంత్రి



**అగ్ని ధారా న్యూస్ గోపాల్పేట్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్ నేపాల్ టి20 దివ్యాంగుల క్రికెట్ పోటీలకు ఏంపికైనాడు.ఈ సందర్భంగా ప్రభాకర్ కు ప్రేమ్ నాథ్ రెడ్డి ఆర్థిక సహకారం నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా కె.బి.ప్రభాకర్ కు అందజేసి అభినందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.కార్యక్రమములో వాకిటి శ్రీధర్ నందిమల్ల. అశోక్,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మూగజీవాలు మృతి ....



**అగ్నిధార న్యూస్,భీమారం మండలం, ఫిబ్రవరి 6, :** జగిత్యాల జిల్లా భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన బైరి లింగన్నకు చెందిన సుమారు 45 గొర్రెలు, మేకలు కుక్కల దాడిలో మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గురువారం రోజున వెళ్లి పరామర్శించారు. లింగన్న చనిపోయిన మూగజీవాల విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని నరేష్ రెడ్డికి వివరించారు. నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అందేటట్లు చేస్తామన్నారు.నరేష్ రెడ్డి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బక్కూరి నరేష్ ,ఉర్మడ్ల లక్ష్మణ్ ,రెండ్ల ,మధు,బార్కం శేఖర్,పెదిరెడ్డి స్వామీ రెడ్డి,సంజీవ్ ఉన్నారు.

# నేడు కల్వకుర్తి లోసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన వివరాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని జీడిపల్లి గ్రామం లోహజ్రత్ ఖాజాబందె నవాబ్ ఉర్సు శరీఫ్ జాతరకు టాస్క్ సీ ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి12:00 గంటలకు హాజరు కానున్నారు. అనంతరం మధ్యాహ్నం 02:00గంటల నుండి కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరనీ విజయవంతం చేయాలి.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** మండంల పరిధిలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన గోవిందయ్య మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇతనిపై కేసు నమోదు చేయగా జిల్లా న్యాయాధికారి శశిధర్ రెండు రోజులు జైలుశిక్ష తో పాటు 2వేలు జరిమానా విధించినట్లు మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్రెడ్డి తెలిపారు.

# ధనికులు పేదలు రెండే కులాలుగా వర్గీకరణ చేయాలి

### కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** భారతదేశంలో ధనికులు, పేదలుఅనే రెండే కులాలుగా వర్గీకరణ చేయాలని,రాజకీయపబ్బం కోసమే రిజర్వేషన్లు తెరపైకి తెస్తున్నారని,అంబేద్కర్ ఆశయాలు నెరవేరకపోవడానికి కారణాలు ఇవే అని, సమ సమాజ నిర్మాణం జరగాలంటే ధనిక, పేద రెండే కులాలుగా వర్గీకరణ చేయాలి, ఒకవేళ రిజర్వేషన్లు అమలు చేసిన ఒక్క తరం మాత్రమే రిజర్వేషన్లు అనుభవించాలి రిజర్వేషన్ల కోసం కొట్లాడే వారు తమ కమ్యూనిటీలో ఉన్న పేదలను ఆదుకుంటారా రిజర్వేషన్ల ద్వారా పదవులు అనుభవిస్తున్న వారు ఎంతకాలం అనుభవిస్తారు నీళ్లకు నాచేచేటన్నట్లు ఏ కమ్యూనిటీలోని పెద్దలు (దానికులు) ఆ కమ్యూనిటీ నే తొక్కిస్తున్నారు ఆయన అన్నారు.

# రైతు దీక్షను విజయవంతం చేయాలి



### చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నెల 13వ తేదీన ఆమనగల్ పట్టణంలో జరిగే రైతు దీక్షను కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఉప్పల వెంకటేష్ ఈ రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా ఏర్పాటు చేయనున్న రైతు దీక్షను పెద్ద మొత్తంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజలు పార్టీ పిలుపు మేరకు ఫిబ్రవరి 13వ తేదీన ఉదయం 11 గంటల వరకు ఆమనగల్ పట్టణానికి తరలిరావాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,మాజీ జడ్పిటిసి లు, దశ రత్ నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, పత్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైగా ప్రమోషన్ సన్మానించిన పోలీస్ సిబ్బంది

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్** పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఆజం అలీ ఎస్సైగా ప్రమోషన్ పొంది నాగర్ కర్నూలుకు వెళ్లారు. దీంతో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై,పోలీస్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరితో కలగోపుగా ఉంటూ విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించేవాడని అన్నారు. ఎస్సైగా ప్రమోషన్ రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ఆజం అలీ మాట్లాడుతూ ఇక్కడి సిబ్బందితో చాలా రోజులుగా పరిచయం ఉందని, విడిచి వెళ్లడం బాధగా ఉందని ఉద్యోగరీత్యా వెళ్లక తప్పడం లేదని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నజీర్, శ్రీనివాస్, వెంకట్ రాములు, డానియల్, కురుమయ్య, కేశవులు, కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి బాటలు వేసింది మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

### బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన ఏదుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తిజిల్లా :** ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా నాయకత్వములోశేషిరెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,భారత్ కుమార్ రెడ్డి,నరేందర్రెడ్డి,సురేష్,రాజు,బుచ్చిరెడ్డి,భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం చేయడంలో, ఏదుల రిజర్వాయర్ వంటి పథకాల వల్ల మండలం మొత్తం సస్యశ్యామలం చేశారని అభివృద్ధికి మారు పేరు నిరంజన్ రెడ్డిని అన్నారు.సమాచార లోపం కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని అందుకే నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,రాజు రెడ్డి మాజీ ఎం.పి.టి.సి,రమేష్ మాజీ సర్పంచ్,సునీల్ కుమార్ మాజీ సర్పంచ్,శేషయ్య మాజీ ఉపసర్పంచ్,జాన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# భూముల జోలికొస్తే ఖబర్ధార్

**పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : తాదూర్ లో దళితుల బలవంతంగా దళితుల భూములు లాక్కోవడం సిగ్గుచేటు**

**పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**



ృ దళితుల భూముల జోలికొస్తే తగిన గుణపాఠం చెప్పి గద్దె

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తాదూరు గ్రామంలో భూసర్వే కోసం పోలీసు బందోబస్తు మధ్య మూడుసార్లు సర్వే చేపట్టి ఆ సర్వే అగ్రవర్ణాల భూముల మీదుగా పోతున్నాయని బావించి తిరిగి నాలుగో సర్వే నిర్వహించి దళితుల భూములు కోల్పోయేలా రోడ్ మ్యాప్ తాయరు చేసి దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. గత టిఆర్ యస్ ప్రభుత్వం లో పదేళు దించే వరకు పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో క్రియాశీలక పాత్ర దళితులు పోషించారని అన్నారు. కానీ అదే బాటలో ప్రభుత్వం అడుగులు వేయడం దారుణమని అన్నారు. తక్షణమే ఆ భూసర్వే ను నిలిపి వేసి మొదటి మూడుసార్లు చేసిన సర్వే ప్రకారమే భూ సేకరణ చేయాలని కోరారు. దళితుల భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోము ఖబర్ధార్ అని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి, నాయకులు గాజుల భాస్కర్, సంకి కురమయ్య, చింత కురుమూర్తి, శేఖర్, కూన నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో లబ్ధిదారులకు డబల్ బెడ్ రూములు పంపిణీ



**కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆనంద్ కుమార్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరూపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ లు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో 2 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి విద్యుత్, మంచి నీటి సమస్య,కలరింగ్ వేయించడం జరిగింది. గురువారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లబ్దిదారులకు ఇళ్ళ తాళాలను అందజేశారు. త్వరలో రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు శానవాజ్ ఖాన్, చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎజస్, గోరటి శ్రీనివాసులు, హన్మనాయక్, చిన్న, నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్ పడకంటి వెంకటేష్ దున్న సురేష్ లబ్దిదారులు తదితరులు ఉన్నారు

# ఓసీపీ ఫోర్ ప్రాజెక్ట్ మేనజర్ సన్మానించిన మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** గత 30 ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్నా మేడిపల్లి గ్రామాన్ని సింగరేణి యజమాన్యం సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకుంది. అభివృద్ధికి సహకరించిన ఓసీపీ ఫోర్ ప్రాజెక్ట్ మేనజర్ మల్లికార్జున్ యాదవ్ కి మూడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. మేడిపల్లి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియ చేశారు.

# నియోజకర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం




**టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర టాస్క్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత ఉద్యోగ కల్పనకై టాస్క్ సి ఓ ఓ సు%శీ%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరుద్యోగులతో సమావేశం నిర్వహించడం జరిగింది. త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనను కృషి చేస్తున్నాం అన్నారు ప్రముఖ పక్సు కను కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగాటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూవ్ ప్రక్రియల లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ పక్సు కను కంపెనీ లో ఉంద్యోగ అవకాశాలు పొందడం జరిగింది. ఈ సందర్భంగాతెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని. నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖను గాలికొదిలేసిన జిల్లా విద్యాధికారి





తేది : 27 /01/2025
క్రమ సంఖ్య : 21
పిర్యాదుదారుని పేరు : D. విజయకుమారి (SGT)
గ్రామం / మండలం : UPS. ... Mo. ...
సంబందిత కార్యాలయం : DEO, Nagarkurnool.
29 JAN 2025

**అగ్ని ధార న్యూస్ (నాగర్ కర్నూల్ జిల్లా)** : నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకల గురించి పట్టించుకోని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్,నూతనంగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ,జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాల గురించి జిల్లా విద్యాధికారి పట్టించుకోక పోవడం వల్ల సాధారణ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మధ్యనే జరిగిన స్పౌజ్ బదిలీలలో జిల్లా కార్యాలయ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి తమకు కావాల్సిన వారికి హెచ్.ఆర్. ఎ అధికంగా లభించే పాఠశాలలలో పోస్టింగ్ ఇచ్చారు.న్యాయంగా అన్ని రకాల అర్హతలు కలిగిన ఉపాధ్యాయుల లిస్ట్ లో అలసత్వం ప్రదర్శించి వారి వివరాలు సమయానికి రాష్ట్ర విద్యా శాఖకు పంపక పోవడం వలన కొంత మంది ఉపాధ్యాయులు బదిలీ పొందలేక పోయారు. వారికి జరిగిన అన్యాయం గురించి జిల్లా విద్యా శాఖ అధికారికి పలు దఫాలు విన్నవించుకున్నప్పటికి జిల్లా విద్యాధికారి పట్టించుకోలేదు సదరు బాదితులు వారి సమస్యను ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు నివేధించుకున్నారు అయినప్పటికీ ఇప్పటికీ బాధితులకు న్యాయం జరగలేదు అని బాదితులు వాపోతున్నారు.

# మృతి చెందిన బాలిక కుటుంబానికి పరామర్శ





**%అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : వెల్దండ మండలం చుక్కనపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ఆరాధ్య మృతి చెందడం చాలా బాధాకరమైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక మృతి చాలా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాల్ నగర్ లో మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం హాస్టల్ వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతూ, విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకునే వరకు సిబ్బంది ఏం పని చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులను కన్నబిడ్డలాగా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలిక ఆరాధ్య మృతి పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్ల కు గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్, నాగయ్య, ప్రసాద్ , రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జంగయ్య తదితరులు ఉన్నారు.

## రూపాయి పతనం..
## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవాంర ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవాంర ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ పై అంశాల కారణంగా దేశీయ సూచీలు నష్టాల్లోకి జారిపోయాయి. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి.

# ఎల్లికట్ట గ్రామ శ్రీ చెన్నకేశవ దేవాలయానికి సిమెంటును అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఇచ్చిన మాట ప్రకారం 100 బ్యాగుల సిమెంట్ ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సిమెంట్ ని అందజేయడం జరిగింది. దేవాలయ నిర్మాణం కొరకు సిమెంట్ అందించిన ఉప్పల వెంకటేష్ కి ఎల్లికట్ట చెన్నకేశవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు భీమయ్య, కేశవులు, రవి, స్వామి, కృష్ణ, రమేష్, శ్రీకాంత్ ,వేణు, వెంకటయ్య ,బంగారి ,శ్రీను, ఆంజనేయులు ,మల్లేష్, ప్రశాంత్, రమేష్ ,తిరుపతి, రవి ,వెంకటయ్య ,బాలయ్య, బాల చిన్నయ్య, మల్లయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లికట్ట గ్రామ శ్రీ చెన్నకేశవ దేవాలయానికి సిమెంటును అందజేత



**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఇచ్చిన మాట ప్రకారం 100 బ్యాగుల సిమెంట్ ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సిమెంట్ ని అందజేయడం జరిగింది. దేవాలయ నిర్మాణం కొరకు సిమెంట్ అందించిన ఉప్పల వెంకటేష్ కి ఎల్లికట్ట చెన్నకేశవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు భీమయ్య, కేశవులు, రవి, స్వామి, కృష్ణ, రమేష్, శ్రీకాంత్ ,వేణు, వెంకటయ్య ,బంగారి ,శ్రీను, ఆంజనేయులు ,మల్లేష్, ప్రశాంత్, రమేష్ ,తిరుపతి, రవి ,వెంకటయ్య ,బాలయ్య, బాల చిన్నయ్య, మల్లయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** :తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని 420 (ఫోర్ ట్వంటీ) హామీలను నెరవేర్చాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ 20 ఫిబ్రవరిన చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదంకై సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలోసిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జే వీ చలపతి రావుపాల్గొని మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు, ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు, రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామన్నారుమాఫీచేయడంలోవిఫలమయ్యారన్నారు, రైతు భరోసా పథకాన్ని 15 వేల నుండి 12 వేలకు కుదించి అవి కూడాఇవ్వడంలోవిఫలమయ్యారని, కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం తుంగలో తొక్కారన్నారు, పెన్షన్లు పెంచడంలో కనీసం ఆలో చనలో కూడా లేదన్నారు ఇవేకాక 420(ఫోర్ ట్వంటీ) హామీలను ఎన్నికల మేని ఫెస్టోలో పొందుపరిచి వాటి ఊ సెత్తడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడుతూ, ఏండ్ల తరబడి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కొన్నిచోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవకతవలు జరుగుతున్నాయని ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడు తుంటే కనీసం ప్రభుత్వం పట్టిం చుకోవడం లేద న్నారు. ప్రజా సంపదను లూటీ చే యడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన కొనసాగుతుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా ఉద్యమం చేస్తామన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 20న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్, ఐఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ కృష్ణ, శ్రీనివాస్, నాయకులు నరేష్,వెంకన్న, రామకృష్ణ, రాజేందర్, రాజేశం,మల్లేశం, చంద్రయ్య, మల్లేశం,దుర్గయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## రాజేంద్రనగర్ లో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**రంగారెడ్డి :** మంత్రి శ్రీధర్ బాబు గురువారం రాజేంద్రనగర్ లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ సుమారు 30 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను, హిమాయత్ సాగర్ వద్ద వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్, కిస్మత్ పూర్ గ్రామంలో సుమారు 12 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర మాజీ మేయర్లు, మాజీ కార్పొరేటర్, పలువురు నేతలు పాల్గొన్నారు...

## నగరంలో సౌదీ నైట్స్ షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శన

**హైదరాబాద్ :** విలక్షణ కథనాంశంతో సౌదీ అరేబియా ఫిలిం కమిషన్ నిర్మించిన చిత్రాలను బంజారాహిల్స్ లోని ఆర్కే పివిఆర్ లో ప్రదర్శించారు. సౌదీ అరేబియా, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డోమ్ ఎంటర్టైన్మెంట్స్ మహమ్మద్ మురారి తెలిపారు. నగరం తో పాటు బెంగళూరు, ముంబై పట్టణాలలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య చలనచిత్ర బంధాలను సైతం ఇది బలోపేతం చేస్తుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఇండో సౌదీ మేలవింపు, మీరు దేశాలకు చెందిన కళాకారులతో రూపుదిద్దుకున్న మష్నియాస్ లైఫ్, స్లేవ్ సినిమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్కీ మురాని, మజ్హార్ నడియాద్ వాలా, అలీ మురాని తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం :** నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**హుస్నాబాద్ :** భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బీమదేవరపల్లి మండల కేంద్రం లో నీ వెంకటసాయి గార్డెన్ లో బీమదేవరపల్లి మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం బుధవారము రైతు భరోసా నిధులను విడుదల చేసింది, మండలాల్లో గ్రామాల వారీగా నగదు జమ జరుగుతున్న సంగతి తెలిసిందే, ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేసింది, రేవంత్ సర్కార్. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నాలుగు కొత్త పథకాలను ప్రారంభిం చిన విషయం తెలిసిందే. అందులో రైతు భరోసా పథకం ఒకటి. గణతంత్ర దినోత్సవం నాడు రైతు భరోసా నిధులను ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతుల ఖాతాల్లోకి రేవంత్ రెడ్డి జమ చేశారు. అయితే, ఆరోజు సెలవు రోజు కావడంతో మరుసటి రోజు రాష్ట్ర ప్రభుత్వం 32 జిల్లాల్లోని 563 గ్రామాల్లో 4,41,911 మంది రైతులకు ఒక్కో ఎకరానికి తొలి విడతగా 6వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. అయితే, మిగిలిన రైతులకు రైతు భరోసా నిధులు జమ కాకపోవటంతో వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ఎకరం భూమి కలిగిన రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు సంబంధించి మొత్తం 17.03 లక్షల రైతుల అకౌంట్లకు రైతు భరోసా నిధులు ఇవాళ జమ అవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అయితే, ఎకరంకు పైబడి పొలం కలిగిన రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు ఎప్పుడు వస్తాయనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. దశల వారిగా ఎకరం, రెండెకరాలు.. ఐదెకరాలు కలిగిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేయనున్నట్లు తెలుస్తుంది.

## ఎస్వి అగ్రికల్చర్ యూనివర్సిటీకి బాంబు బెదిరింపు

**తిరుపతి :** తిరుపతిలోని ఎస్వీ అగ్రికల్చర్ యూనివర్సిటీకి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. హ్యూమన్ ఐ ఈ డి బాంబు పేరుతో పేల్చేస్తామంటూ గురువారం ఉదయం కళాశాల మెయిల్ కు సందేశం వచ్చింది. అప్రమత్తత అయిన ఎస్ వి అగ్రికల్చర్ కళాశాల సిబ్బంది, కళాశాల అధికారులు తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసారు. అగ్రికల్చర్ కళాశాలకు బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ తో చేరుకుని తనిఖీలు జరిపారు. కేరళ రాష్ట్రం నుండి మెయిల్ వచ్చినట్టు కళాశాల సిబ్బంది చెబుతున్నారు. గత రెండు నెలల క్రితం కూడా తమిళనాడు రాష్ట్రం నుండి మెయిల్ వచ్చింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు ఆధ్వర్యంలో కళాశాలలోని పలు ప్రాంగణాలలో తనిఖీలు కొనసాగాయి.

# నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

### టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర టాస్క్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత ఉద్యోగ కల్పనకై టాస్క్ సి ఓ ఓ సు%శీ%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరుద్యోగులతో సమావేశం నిర్వహించడం జరిగింది. త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనను కృషి చేస్తున్నాం అన్నారు ప్రముఖ పక్కు కను కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగాటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూవ్ ప్రక్రియల లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ పక్కు కను



కంపెనీ లో ఉంద్యోగ అవకాశాలు పొందడం జరిగింది. ఈ సందర్భంగాతెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అనినియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట

**హిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.**

**భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి :** భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ అన్నారు. వనపర్తి ఫిబ్రవరి-06: అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది: 06-02-2024 నుండి అనగా ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా హాజరైన జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి ఐఏఎస్ జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంజిత్ గంగ్వార్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రాన్ని తేది: 06.02.2024, నాడు ప్రారంభించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సిలర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన (జూతీవలవనిబితీనీని నీట ఇఫ్లతిశ్రీట బవలీబీజీశ్రీ జీఎబీబవ) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్ధేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడం లో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47కేసులు నమోదు కాగా 37 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 12 మంది బాధిత మహిళలకు 87,500/- రూపాయలు అందించడం జరిగిందనీ. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్లు భరోసా బాధితులకు చెక్కులను అందజేశారు**

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్, సంజిత్ గగ్వార్, వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, సుధారాణి, వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్, శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రాంబాబు, భరోసా సిబ్బంది, భరోసా బాధితులు, షీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి

**దేశ జనగణలో కులగణన జరపాలి**

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్**



**కరీంనగర్ :** పార్లమెంట్ సమావేశంలో బీసీలకు 50 శాతం చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, దేశ జన గణనలో కుల గణన దేశవ్యాప్తంగా జరపాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ భారత దేశములో ప్రజలందరికీ జాతి కుల, వర్గ,లింగ వివక్ష లేకుండా సమానత్వాన్ని సమాన హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెరగకుంటే ఎప్పటికీ అభివృద్ధి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపదలో వికేంద్రీకరణ జరగాలని దేశంలో జంతు గణనలతో పాటు అన్నింటిని లెక్కలు తీయాలని సగానికి పైగా ఉన్న బీసీ కులగణన లెక్కలు తీయమంటే కేంద్ర ప్రభుత్వనీ కుంటి సాకులుచెబుతూ సాంకేతిక లోపాలు వస్తాయని చెబుతుందని కానీ అది ఏ మాత్రం నిజం కాదని అన్నారు. బీసీ కుల గణన చేసి విద్య ఉపాధి రంగాలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో వెంటనే నిధులు కేటాయించి బీసీలను ఆదుకోవాలని , కుల వృత్తి పని చేసుకునే బీసీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బుచ్చన్న ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో గురువారం కోరారు. పైడిపల్లి రాజు, నాయకులు గోదారి లక్ష్మణ్, అల్లపు రాజు, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com